**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21.06.2018.**

# కారులో నగదు దొంగతనానికి పాల్పడిన నిందితుడు అరెస్ట్

***అతని వద్దనుండి దొంగతనానికి పాల్పడిన రూ.50 వేలు నగదు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.21.06.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ బెంజ్‌సర్కిల్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి మధుగార్డెన్ వద్ద పార్కింగ్ చేసిన కారులో నగదు దొంగిలించినట్లు వెల్లడి కావడంతో నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి రూ.50 వేల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో..విజయవాడ మొగల్‌రాజుపురం నెహ్రూనగర్‌కు చెందిన బూదాల భరత్ (21) ఇంటర్ వరకు చదివి మానేసి, చెడు అలవాట్లకు అలవాటుపడి తేలికగా డబ్బులు సంపాదించాలని, ఈ క్రమంలో తన దగ్గరి బంధువులు మరియు స్నేహితులైన వినోద్ కుమార్ మరియు విక్రమ్ అనే వ్యక్తులకు ఇండికా కారు కలదు, దానిని కిరాయికి తిప్పుతుండేవారు, అతను కూడా ఆ కారులో వారితో పాటు సరదాకా తిరుగుతూ ఉండే సమయంలో వారు కిరాయి తిప్పగా వచ్చిన డబ్బులను కారు యొక్క సన్ షేడ్ రాక్ పోచ్‌లో పెట్టడం గమనించి వాటిని ఎలాగైనా దొంగిలించాలనే ఉద్దేశ్యంతో మధూ గార్డెన్, మోడరన్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా పార్క్ చేసిన కారును గమనించి ది.16.06.2018వ తేది అర్ధరాత్రి ఎవరికి అనుమానం రాకుండా ప్రక్కనే ఉన్న రాయితో డ్రైవర్ సీటు ప్రక్కన గల అద్దాన్ని పగలకొట్టి కారు సన్ షేడ్ రాక్ పోచ్‌లో పెట్టిన రూ.50,000 నగదును దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాచవరం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.21.06.18న విజయవాడ,విజయవాడ బెంజ్‌సర్కిల్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న బూదాల భరత్ (21) అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి రూ.50 వేలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--